فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّأْكُولٍ ﴿٥﴾

**5.** ఆ విధంగా ఆయన వారిని (పశువులు) తినివేసిన పొట్టుగా మార్చివేశాడు.

## سُورَةُ قُرَيْشٍ

## **106**. సూరహ్ ఖురైష్

ఖురైష్: మక్కాలోని ఒక పెద్ద తెగ పేరు. దైవప్రవక్త ('స'అస) ఈ తెగకే చెందినవారు. ఈ సూరహ్ మరొక పేరు సూరహ్ **అల్-ఈలాఫ్**. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. దీని పేరు మొదటి **ఆయత్**నుండి తీసుకోబడింది. సూరహ్ అల్-ఫీల్ మరియు సూరహ్ ఖురైష్ ఒకే సూరహ్ అని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. ఇందులో **4 ఆయతులు** ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

لِإِيلَافِ قُرَيْشٍ ﴿١﴾

**1.** (అల్లాహ్ రక్షణ మరియు ఆయన కరుణతో) ఖురైషులు (ప్రయాణాలకు) అలవాటు పడ్డారు.

إِيلَافِهِمْ رِحْلَةَ الشِّتَاءِ وَالصَّيْفِ ﴿٢﴾

**2.** (అల్లాహ్ కరుణ మరియు ఆయన రక్షణతో) వారు శీతకాలపు మరియు వేసవికాలపు ప్రయాణాలు చేయగలుగుతున్నారు.[1]

فَلْيَعْبُدُوا رَبَّ هَٰذَا الْبَيْتِ ﴿٣﴾

**3.** కావున వారు ఈ ఆలయ (క'అబహ్) ప్రభువు (అల్లాహ్)ను మాత్రమే ఆరాధించాలి![2]

الَّذِي أَطْعَمَهُم مِّن جُوعٍ وَآمَنَهُم مِّنْ خَوْفٍ ﴿٤﴾

**4.** వారు ఆకలితో ఉన్నప్పుడు ఆయనే వారికి ఆహారం ఇచ్చాడు మరియు ఆయనే వారిని భయం (ప్రమాదం) నుండి కాపాడాడు.[3]

---

**1**. ఈలాఫున్: అలవాటుపడటం. ఖురైషుల ముఖ్య వృత్తి వ్యాపారం. వారు సీతాకాలంలో యమన్‌కు మరియు వేసవి కాలంలో సిరియాకు వ్యాపారానికి పోయేవారు. వారు క'అబహ్ నిర్వాహకులు కావటంవల్ల వారి వాణిజ్య బృందాలు ఎలాంటి ఆటంకం, ఆపాయం లేకుండా ప్రయాణం చేయగలిగేవి.

**2**. చూడండి, 2:125. అంటే ఒకే ఒక్క ఆరాధ్యుడు అయిన అల్లాహ్ (సు.తా.) వారిని సురక్షితంగా వ్యాపారం చేయనిచ్చినందుకు వారు ఆయన (సు.తా.) ను మాత్రమే ఆరాధించాలి, బహుదైవారాధనను త్యజించాలి.

**3**. వారిని ప్రమాదం నుండి కాపాడేవాడు మరియు వారిని పోషించేవాడు కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే కానీ - వారు పూజించే నిస్సహాయులైన - విగ్రహాలు గానీ, ఇతర కల్పిత దైవాలు గానీ కావు. కనుక వారు వాటి ఆరాధనను మానుకోవాలి. ఇంకా చూడండి, 2:126.